తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
మంగళవారం
7 ఏప్రిల్ 2026
పేజీలు - 8



Follow :

# యాదాద్రి తరహాలో బాసర అభివృద్ధి

- సీఎం రేవంత్ రెడ్డి
- చదువుల తల్లి ఆలయ పున నిర్మాణానికి రూ.225 కోట్లతో భూమి పూజ





**బాసర, ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** యాదాద్రి తరహాలో బాసరను అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన బాసర చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేశారు. హైదరాబాద్ పట్టణం నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో మధ్యాహ్నం ఆయన బాసరకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారీ ఆలయంలో కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి మనమడి అక్షరాభ్యాసం చేయించుకొని అమ్మవారి ఆశీస్సుల తీసుకున్నారు. అనంతరం ఆలయ పునర్నిర్మాణం కోసం మంజూరు చేసిన రూ.225 కోట్ల రూపాయల పనులను డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కతో కలిసి భూమి పూజ చేశారు. అలాగే నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు రూ. 200 కోట్ల తో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కాంప్లెక్సు బాసరలోనే శంకుస్థాపన చేశారు. దీంతో ఆలయ పూజారుల వేదమంత్రోచరణల మధ్య అమ్మవారి ఆలయ పునర్ నిర్మాణ పనులను సీఎం ప్రారంభించారు.ముందుగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు,ఎమ్మెల్యే లు తో గడ్డ పారతో తవ్వి, ఇసుక తో పనులకు ముహూర్తం చేపట్టారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంఛార్జి మిగతా 12లో..



# దొరకని యువకుడి ఆచూకీ!

- గోదావరిలో పోలీసుల వెతుకులాట



**మంగపేట ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** వాట్సప్లో తల్లిదండ్రులకు మెసేజ్ చేసి ఇంటి నుండి బయటకు వచ్చిన ఓ యువకుడి ఆచూకీ నేటి వరకు లభ్యం కాలేదు. సదరు యువకుడి బ్యాగు, చెప్పులు మండల కేంద్రంలోని పొదుమారు గోదావరి తీరం వద్ద కనిపించడంతో విషయం తెలుసుకున్న స్థానిక పోలిసులు ఎస్సై టివిఆర్ సూరి ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం వరకు గోదావరి నదిలో వెతుకులాడిన ఏమి లభ్యం కాలేదు. కాగా అసలు సంఘటన ఘటన వివరాలు ఇలా... మండలంలోని బుచ్చం పేట గ్రామా నికి చెందిన చిలుమారి వెంకన్న స్వరూపలు బ్రతుకు దెరువు కోసం కొంత కాలంగా హైదరాబాద్ లోని ఓ ప్రాంతంలో నివసిస్తున్నారు. కాగా వీరికి ఒక కుమార్తె కుమారుడు ఉన్నారు. చిన్నవాడైన చిలుకూరి రాజుకుమార్ (20) హైదరాబాద్లోని ఓ ప్రైవేటు కళాశాలలో బీఎస్సీ నర్సింగ్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలోనే రాజు కుమార్ ఇంట్లో తల్లిదండ్రులతో గొడవ పడి తల్లిదండ్రులకు వాట్సప్లో నేను ఆత్మహత్య చేసుకుంటానని మెసేజ్ పంపి మిగతా1 2లో..



# ప్రతి ఒక్కరూ ఆరోగ్య లక్షణాలు పాటించాలి

- కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(జనంసాక్షి) :** ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలని కలెక్టర్ హరిత పేర్కొన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ ఆవరణలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా వైద్య కళాశాల,నర్సింగ్ కళాశాల విద్యార్థులు చేపట్టిన-2 కె రన్ ర్యాలీని అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సీతారాం, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబోద్ కుమార్ తో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంబించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతంగా ఉండాలంటే ఆరోగ్య లక్షణాలు పాటించాలన్నారు. జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలన్నారు. ప్రతి రోజు, నడక, వ్యాయం, చేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య చిట్కాలు పాటిస్తే మదు మేహం,రక్త పోటు, క్యాన్సర్, లాంటి వ్యాదులకు దూరంగా వుండవచ్చన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమములో భాగంగా ఈ నెల 6 నుండి 11వరకు జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ర్యాలి కొమరం భీమ్ చౌక్ మీదుగా బస్టాండ్ వద్ద అంబేద్కర్ చౌక్ వరకు సాగింది.

# నాణ్యమైన ఆహారం తీసుకోండి ఆరోగ్యాన్ని కాపాడుకోండి..

- ఆరోగ్య సమాజ నిర్మాణమే లక్ష్యం..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద..



**వరంగల్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** నాణ్యమైన ఆహారం తీసుకోవడం ద్వారానే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన జీవనం సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా సోమవారం ఉదయం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఫుడ్ సేఫ్టీ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ చౌరస్తా నుంచి హెడ్ పోస్టాఫీస్ సర్కిల్ వరకు 'ఈట్ రైట్ వాక్' (ఆహార భద్రతపై ప్రత్యేక దినం) వాక్థాన్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ దైనందిన ఆహారంలో నాణ్యతకు ప్రాధాన్యత ఇచ్చి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. కల్తీ ఆహారం మరియు జంక్ ఫుడ్ వినియోగం వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, యువత జంక్ ఫుడ్‌కు అలవాటు పడటం వల్ల ఊబకాయం, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వంటి సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. అందువల్ల ప్రజలు ఆరోగ్యకరమైన, శుద్ధమైన ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు."ఈట్ రైట్ - ఫైట్ డిసీజ్", "ఈరోజు సరైన ఆహారం - ఆరోగ్య భవిష్యత్తు" వంటి నినాదాలతో ప్లేకార్డులు ప్రదర్శిస్తూ ప్రజల్లో ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం హెడ్ పోస్టాఫీస్ వద్ద మానవహారం నిర్వహించి, కల్తీలేని ఆహారం తీసుకుంటూ ఆరోగ్య సమాజ నిర్మాణానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రణాళికలో భాగంగా ఆరోగ్య సమాజ నిర్మాణం లక్ష్యంగా ఈ రోజు నుంచి వారం రోజుల పాటు మిగతా 12లో..

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**నడికూడ, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామంలో సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచంలోనే అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా తమ నాయకులు ప్రధాని మోడీ, అమిత్ షా లు పనిచేస్తున్నారని వారి ఆశయాలకు అనుగుణంగా దేశ సేవకు అంకితం అవుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పర్నెం మల్లారెడ్డి,మార్త బిక్షపతి, మోత్కూరు శంకరయ్య, అడికిచర్ల పరమేష్, మారం రాజి రెడ్డి, అబ్బిడి సాయికుమార్, నడికూడ మండల కార్యదర్శి అల్లం వజ్రం, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బాణాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రంగసాయిపేటలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**వరంగల్ ఈస్ట్, ఏప్రిల్ 06 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ 46వ సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని రంగసాయిపేట 42వ డివిజన్లో బిజెపి సీనియర్ నాయకులు, సాస్కృతిక విభాగం జోన్ ఇన్చార్జి కొల్లూరి యోగానంద్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది కార్యకర్తలు ఆ నాయకుల భళీధానాలతో కూడిన పార్టీ అన్నారు. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ,పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయు వారి ఆశయాలను అటల్ బిహారీ వాజ్పేయి, ఎల్కే అద్వానీ ల పూర్తిగా తీసుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా యోగి ఎంతో ముఖ్య పాత్ర పోషిస్తూ ముందుకు తీసుకో పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి యోగానంద్, శ్రీరాముల మురళి మనోహర్, శ్రీరామోజీ మోనాచారి , డివిజన్ నాయకులు. దూడ,పరమేశ్వర్.. అనిల్ కుమార్.. మిట్టపల్లి కపిల్, బోయిన రాజు, దుబ్యాల అశోక్, కర్నే రవి, మాచర్ల దీన్ దయాల్.. చిన్నారావు. కొలిపాక జనార్ధన్. మైదం సుదర్శన్. మేకల లింగమూర్తి. కొంగండి శ్రీను. ఈగ రవి, రాక మధు, రాధిక, శ్యామ్ సుందర్ కార్యక్రమంలో అనంతరం రాష్ట్ర సంస్కృతి శాఖ వరంగల్ నల్గొండ ఖమ్మం జోన్ ఇన్చార్జ్ నూతనంగా ఎన్నికైన కొల్లూరి యోగానంద్ ను శాలువాతో సత్కరించడం జరిగింది.

## జాం గ్రామంలో ప్రయాణ ప్రాంగణంకు భూమి పూజ



**సారంగాపూర్,ఏప్రిల్ 6(జనంసాక్షి):** మండలంలో జాం గ్రామంలో నూతన బస్టాండ్ నిర్మాణానికి సర్పంచ్ కరిపే రవళి సోమవారం భూమి పూజ చేశారు.ప్రయాణికులకు పడుతున్న కష్టాన్ని చూసి గ్రామ పంచాయతీ నిధుల ద్వార నూతన బస్టాండ్ , ఎంపీపీ ఎస్ ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్ కీ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ రాజ్ ఇంజనీర్ వేణు , ఎం ఈ ఓ మహేందర్,పంచాయతీ సెక్రటరీ నరేష్ , వార్డ్ మెంబెర్స్ ఆడెపు మహేందర్ తోకల నరేష్, పొలాస మధుకర్,నలిమేలా రాములు,గున్నాల లక్ష్మి,వడ్డేపల్లి రమేష్, నలిమేలా బాపు, సవీన్,నాయకులు కరిపే విలాస్, తిరుమల చారి, గంధం భూమేష్ వీడీసీ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబలితో ఆకలి తీర్చిన మహా నేత



**కౌటాల ఏప్రిల్ 06 (జనంసాక్షి):** ఎర్రని ఎండలో మార్కెట్ కు వచ్చిన సామాన్య ప్రజల ఆకలి తీర్చిన మహానేత మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప.మండల కేంద్రంలో సోమవారం మార్కెట్ కావడంతో వచ్చిన ప్రజలకు అంబలి పంపిణీ చేసి అందరి ఆకలి తీర్చారు.మండుతున్న వేసవి ఎండలు, నిప్పులాంటి వేడి మధ్య కూడా వారు అలసట లేకుండా కష్టపడుతూ, ప్రజలకు చల్లని ఉపశమనం అందించే ఈ సేవను కొనసాగిస్తున్నారు.ప్రజల దాహాన్ని తీర్చడమే లక్ష్యంగా ప్రారంభమైన ఈ అంబలి కార్యక్రమం, గత 20 సంవత్సరాలుగా విశేష ఆదరణ పొందుతోంది.వేలాది మంది ప్రజలు అంబలి తీసుకుని ఉపశమనం పొందుతున్నారు..కోనేరు కుటుంబం చేస్తున్న ఈ సేవా కార్యక్రమం స్థానిక ప్రజల హృదయాలలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది.ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందిస్తూ, ఇతరులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా ప్రతి సోమవారం రోజున అంబలి పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.కార్యక్రమంలో కోనేరు ఫణి,సర్పంచ్ నక్క,శంకర్,సంతోష్, వెంకటేష్ , బిక్కు పటేల్, కార్యకర్తలు. బండి, శ్రీనివాస్, రవీందర్ గౌడ్,మనీష్, డబ్బా. గోపాల్, మధుకర్, తది తరులు పాల్గొన్నారు.

## ప్రీమియార్ లీగ్ క్రికెట్ ప్రారంభం



**కౌటాల (జనంసాక్షి):** నెల రోజుల పాటు తాటిపల్లి గ్రామంలో క్రికెట్ సందడి నెలకొంది. కౌటాల మండలంలోనీ తాటిపల్లి గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంబించారు.7గ్రామాల నుండి 10టీమ్ లు నెల రోజుల పాటు ఆడనున్నారు. ఫైనల్ విజేతగా నిలిచిన టీం లకు మొదటి బహుమతి 25000, రెండవ బహుమతి 13000 రూపాయలు ఇవ్వనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్ ఐ చంద్ర శేఖర్ పాల్గొన్నారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ బడగే సంతోష్, భాస్కర్, దత్తు పటేల్,కమిటీ సభ్యులు ఉన్నారు.

## మృతుల కుటుంబానికి పరామర్శ

**రేగొండ,ఏప్రిల్ 06(జనంసాక్షి):** ఇటీవల అనారోగ్యంతో మరణించిన వారి కుటుంబాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బలేరావు మనోహర్రావు సోమవారం పరామర్శించారు. మండలంలోని నారాయణపురం గ్రామంలో మరణించిన అప్పం కొమురమ్మ కుటుంబానికి 25 కిలోల బియ్యం,రెండువేల ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్, పాణి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి పర్యటన వేళ ముందస్తు అరెస్టులు



**కుబీర్, ఏప్రిల్ 06, (జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన నేపథ్యంలో కుబీర్ మండలంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను, 420 హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ఈ విఫల పాలనపై సీఎంను ఎక్కడ ప్రశ్నిస్తారో అనే భయంతోనే ప్రభుత్వం అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు. ముందస్తు అరెస్టులలో భాగంగా కుబీర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్, మాజీ మండల ఉపాధ్యక్షుడు మోహిన్ ఉద్దీన్, మాజీ సర్పంచ్ జి. బాబు, తెలంగాణ ఉద్యమకారుడు (రైతు సమన్వయ సమితి) మాజీ అధ్యక్షుడు పుప్పాల పిరాజీ, వడ్నం దత్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన నాయకులు మాట్లాడుతూ.. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చమని అడిగితే అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇది నియంతృత్వ ధోరణి అని, ఎన్ని అరెస్టులు చేసినా ప్రజా పక్షాన పోరాటం ఆపేది లేదని వారు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన పేరుతో ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కడం ప్రజాస్వామ్య విరుద్ధమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నేరడిగొండ ఏప్రిల్6 (జనంసాక్షి):**మండల కేంద్రంలో సోమవారం రోజున బీజేపీ నాయకులు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు ఆకుల రాజశేఖర్ పార్టీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ దేశాభివృద్ధిలో భాజపా పోషిస్తున్న కీలక పాత్రను కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి గాదె శంకర్ జిల్లా మాజీ ఓబిసి మోర్చా కార్యదర్శి గట్టు నారాయణ పాల్గొని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకలో మండల ఉపాధ్యక్షులు అడెపు రమేష్ మండల ప్రధాన కార్యద ర్శులు రాజేశ్వర్, రంజిత్ తోపాటు నాయకులు బక్రే శంకర్ కోటేష్ పరుశు రాం జాధవ్ శ్రీధర్ రెడ్డి ఉత్తమ్ సింగ్ మాజీ ఎంపీటీసీ దురువ రాజు పాల్గొని పార్టీ ఆశయాల సాధనకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

## రెబ్బెనలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**రెబ్బెన, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. బీజేపీ 46 సంవత్సరాలు పూర్తి చేసుకుని 47వ సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్రాజ్ రాంబాబు, జిల్లా కోశాధికారి కొలిపాక కిరణ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి మల్లేష్, సీనియర్ నాయకులు రాజేంద్ర అగర్వాల్, సునార్కర్ తిరుపతి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బంజరుపల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రొజెక్టర్ విరాళం

- పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేయడం అభినందనీయం
- మంత్రి తనయుడు ధనసరి సూర్య

**ములుగు, (జనంసాక్షి):-** ప్రవాస భారతీయులు తమ పుట్టిన గ్రామాలను అభివృద్ధి చేయడంలో పాలుపంచుకోవాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు దనసరి సూర్య అన్నారు. బంజరుపల్లి గ్రామంలో తన తండ్రి అయిన స్వర్గీయ పురం సంజీవరావు జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన సంస్మరణ సమావేశంలో మంత్రి తనయుడు ధనసరి సూర్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజరుపల్లి ప్రాథ మి క పాఠశాలకు పురం సురేష్ ప్రొజెక్టర్ ను బహుమానంగా ఇచ్చారు. ఈ సందర్భంగా ధనసరి సూర్య హాజరై మాట్లాడారు. పురం కుటుంబీకులు గతంలో ఇట్టి ప్రాథమిక పాఠశాల నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇవ్వడాన్ని గ్రామస్థులు గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. ఇప్పుడు వారి వారసులు అయిన పురం సురేష్ తన తండ్రి ఆశయాలకనుగుణంగా వారి దాతృత్వ గుణమును కొనసాగిస్తూ గ్రామంలో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా మరోసారి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం అమెరికాలో నివసిస్తున్న వారి కుమారుడు పురం సురేష్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డిజిటల్ బోధన అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రొజెక్టర్‌ను అందజేయడం వలన ఈ ప్రొజెక్టర్ ద్వారా విద్యార్థులు సులభంగా పాఠాలను అర్థం చేసుకోవడంతో పాటు, కొత్త విషయాలను ఆసక్తిగా నేర్చుకునే అవకాశం కలుగుతుందన్నారు. అంతే కాక విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల రూపకల్పనకై తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంచం రఘు, ఉపసర్పంచ్ దాసరి గంగయ్య, వార్డు సభ్యులు తప్పట్ల గణపతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్రిపల్లి శ్రీలత, ఉపాధ్యాయులు అరుణ్ కుమార్, వార్డు మెంబర్లు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు. కాగా పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థులు ఈ సందర్భంగా పురం సురేష్ ని శాలువ తో సన్మానించి వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి మరియు విద్యా పురోగతికి ఇటువంటి సేవలు మరింత ప్రేరణ కలిగిస్తాయని వారు అభిప్రాయపడ్డారు.





# క్రమశిక్షణ, సేవయే బీజేపీ లక్ష్యం

**మండల అధ్యక్షుడు దత్తాత్రి**

**కుబీర్, ఏప్రిల్ 06, (జనంసాక్షి):** నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆయా గ్రామాల్లో బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో పార్టీ జెండాలను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. కుబీర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు ఏశాల దత్తాత్రి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రమశిక్షణ, సేవా దృక్పథమే లక్ష్యంగా నిరంతరం ప్రజల కోసం పనిచేయడం వల్లే బిజెపి నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని కొనియాడారు. సామాన్య కార్యకర్తలను సైతం ఉన్నత స్థాయికి చేర్చే ఏకైక పార్టీ బిజెపి అని, రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పండిత్ జాదవ్, ప్రధాన కార్యదర్శి వైద్యనాథ్, నాయకులు రోహిత్ కుమార్ తో పాటు వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ

# జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బచ్చన్నపేట ఏప్రిల్ 6 (జనంసాక్షి):** బచ్చన్నపేట మండల కేంద్రంలోని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు బంగారు మహేష్ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు బల్ల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ పార్టీ ఏర్పడడానికి అంత్యోదయ అనే ఒక మూల సిద్ధాంతంతో 1980 వ సంవత్సరంలో ఏర్పడి నేడు దేశమంతా కూడా చిట్టచివరి వ్యక్తికి ప్రభుత్వ ఫలాలు అందాలనే ఒక ముఖ్య ఉద్దేశంతో భారతీయ జనతా పార్టీ ఏర్పడిదని దానికి అనుగుణంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజల కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్న గొప్ప ప్రజాస్వామ్య దేశం అని ఈ గొప్ప దేశం లో భారతీయ జనతా పార్టీ తన వంతు పాత్రగా పేద ప్రజలకు ఎల్లప్పుడూ సేవ చేయాలని సంకల్పంతో నరేంద్ర మోడీ నాయకత్వంలో ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మడల్లి సర్పంచ్ బెజాడి సిద్ధులు, ప్రధాన కార్యదర్శి గద్దరాజు, జిల్లా నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, కూరెళ్ళ వెంకట్ రెడ్డి, యువమోర్చా ప్రధాన కార్యదర్శి కక్కర్ల గణేష్, శ్రీను, ఆంజనేయులు, రాంబాబు, సాయితేజ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్నవడ్ల బోనస్ డబ్బులు ఇవ్వాలి

**రైతుల ఆందోళన**



**మల్హర్, (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మలహార్ రావు మండలం లోని రైతులు ఖరీఫ్‌లో పండించిన సన్న వడ్లు కు సంబందించిన బోనస్ డబ్బులు ఇంత వరకు రైతుల ఖాతాలలో జమ కాలేదు. తాడిచర్ల, మల్లారం, పెద్దతూండ్ల, శత్రాజ్ పల్లి అన్ని గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. కాటం మధుకర్ రెడ్డి, కాటం సంజీవ్ రెడ్డి రైతులకు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో అకౌంట్ ఉండగా సన్న వడ్ల బోనస్ డబ్బులు పడలేదు. అన్ని బ్యాంకు లలో బోనస్ డబ్బులు పడినాయి అని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఎందుకు సన్న వడ్ల బోనస్ డబ్బులు రావటం లేదో రైతులకు అర్థం కావటం లేదు. సన్న వడ్ల బోనస్ డబ్బులు ఇంత వరకు జమ కాకపోవడంతో మండలం లోని రైతులందరు ఆవేదన చెందు తున్నారు. ఇప్పటికైనా ఉన్నతధికారులు స్పందించి సన్న వడ్ల బోనస్ డబ్బులు జమ చెయ్యాలి అని రైతులు అన్నారు.

# వివిధ చైర్మన్‌లను కలిసిన మండల నాయకులు



**లక్ష్మణ చందా, (జనంసాక్షి):** మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్లారెడ్డి రామ్ రెడ్డి లను మాజీ డీసీసీబీ చైర్మన్ రఘునందన్ రెడ్డి నివాసం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఇందులో మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్, బోరిగం సర్పంచ్ మల్లికార్జున్ రెడ్డి, వడ్యాల్ సర్పంచ్ పసుపుల నరేష్, కనకాపూర్ సర్పంచ్ సంఘం రాజు, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు నూతన వస్త్రాల పంపిణీ

**వృద్ధులకు సేవ చేయడం ఎంతో భాగ్యం : పాస్టర్ సిలువేరు విజయ రాజు**



**మంగపేట (జనంసాక్షి):** యేసుక్రీస్తు పునరుత్థానంతో లోకానికి కొత్త వెలుగు ప్రసాదించిన పవిత్ర దినంగా క్రిస్టియన్స్ ఈస్టర్ పండుగను ఘనంగా నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా కమలాపురం సీయోను ప్రార్థన మందిరం పాస్టర్ సిలువేరు విజయ రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కస్తూరిబాయి వృద్ధాశ్రమ ంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దేవుని సువార్తను అందించే ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పాస్టర్ సిలువేరు విజయ రాజు, రెచ్చల్ దంపతులు వృద్ధాశ్రమంలో వృద్ధులకు నూతన వస్త్రాలను అందించి భోజనాలను చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యేసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గంలో సంఘం తరపున ఇటువంటి సేవా కార్యక్ర మాలను చేపట్టడం ఎంతో సంతోషకరంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూరి బాయి మహిళా మండలి నిర్వాహకురాలు కొమరగిరి సామ్రాజ్యం, చర్చి సంఘం పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి నిరుపేద ప్రజలకు ఒక వరం

**చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి**



**చెన్నారావుపేట, (జనంసాక్షి):** సీఎం సహాయనిధి నిరుపేదలకు వరమని చెన్నారావుపేట మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ నర్సంపేట నియోజకవర్గ నాయకులు కేతిడి వీరారెడ్డి అన్నారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి సహకారంతో మండలంలోని జల్లి గ్రామానికి చెందిన జరుపుల శేఖర్ కు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 27 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కును బాధిత కుటుంబానికి సోమవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బాధావత్ బాలు నాయక్, జరుపుల బిక్షం, జక్క రవి, మెండె విజేందర్, బిట్ల శ్రీనివాస్, జక్క వెంకన్న, కొర్ర శివ, జరుపుల శ్రీనివాస్, జరుపుల యాకు, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ కౌన్సిలర్లకు ఘన సన్మానం

**క్యాతనపల్లి, (జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన సిపిఐ ప్రజా ప్రతినిధులకు ఘన సన్మానం నిర్వహించారు. వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన మిట్టపెల్లి సరితతో పాటు కౌన్సిలర్లు కౌడగాని సాంబయ్య, మద్దేల శంకర్, మీనుగు మునీ లను సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు శాలువాలు కప్పి అభినందించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో గెలిచిన ప్రజా ప్రతినిధులు ప్రజా సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీ అభివృద్ధి, పారదర్శక పరిపాలన, పేదల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదలకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాటం కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, ఇప్పకాయల లింగయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగం రవి, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి యండి అక్బర్ అలీ, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, పేరక సంపత్, కాదండి సాంబయ్య, ఎగుడ మొండి, దేవి పోచన్న పాల్గొన్నారు.



## దళిత రత్న అవార్డు అందుకున్న యాసరపు కర్ణాకర్, మచ్చ కుమార్



**జనగామ, ఏప్రిల్ 05 (జనంసాక్షి):** జనగామ జిల్లా జనగామ మండలం చౌడారం గ్రామానికి చెందిన యాసారపు, యేశ్వంతాపూర్ గ్రామానికి చెందిన మచ్చ కుమార్ కు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 19వ జయంతి సందర్భంగా హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల కమిటీ రాష్ట్ర కో చైర్మన్ డి సుదర్శన్ బాబు కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశురామ్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా యాసరపు కర్ణాకర్ మాట్లాడుతూ నేను సామాజిక సేవ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానంతో దళిత బహుజన హక్కుల సాధన కోసం పనిచేస్తున్న నన్ను గుర్తించి అవార్డు ఇవ్వడం నాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. ఈ అవార్డు తో నా మీద భాధ్యత పెరిగినది అని అన్నారు.నన్ను ప్రోత్సహిస్తున్న కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ సలహాదారు మల్లిగారి రాజు, డాక్టర్ రాజమౌళి, డాక్టర్ సుధాకర్ రాజు,చెరుకూరి చంద్రయ్య, నెల్లుట్ల ప్రీతం, కొత్త దీపక్ రెడ్డి,కొమ్ము రాజు,కొండబోయిన రాజు, పబ్బ సతీష్, చెరుకూరి మౌనిక సంపత్, బొట్ల రాజన్ బాబు, బుదారపు రాజేష్ గార్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి రూ. 5 వేల ఆర్థిక సహాయం



**చెన్నారావుపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** మృతురాలి కుటుంబానికి కంట మహేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. మండలంలోని పాత మగ్దుంపురం గ్రామంలో మంచిక సుదిష్ట ఇటీవల అనారోగ్యంతో మరణించింది. మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల పెద్ద మనుషులు ననుమాస నర్సయ్య, దొనికెల చంద్రమౌళి, వీరయ్య, ననుమాస కుమారస్వామి, ఆకుల ఐలయ్య, బొమ్మగాని జనార్ధన్, శ్రీ కంఠమ మహేశ్వర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బండారి దిలీప్, ఉపాధ్యక్షులు మంచిక ఓంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు బయలుదేరిన మండల నాయకులు




**సారంగాపూర్, ఏప్రిల్6 (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సోమవారం సారంగాపూర్ మండలం రాజకీయ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో వంగ భూమారెడ్డి, ముత్యం రెడ్డి, లింగారెడ్డి, శ్రీనివాస్,నవీన్,సాయన్న, లక్ష్మన్, మధుకర్,రమేష్,సూర్యం, మల్లేష్, శుభాష్ రెడ్డి, ప్రేమానంద్ తదితరులు ఉన్నారు.

# ఆరోగ్యకర జీవనానికి ఈట్ రైట్ - వాక్ ర్యాలీ

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా




**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 6(జనంసాక్షి):** 99 రోజుల ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆహార భద్రతపై ప్రత్యేక దినోత్సవం సందర్భంగా ఈట్ రైట్ – వాక్ కార్యక్రమాన్ని నిర్వహించగా, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఈ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్కు వద్ద నుంచి హైదరాబాదు రోడ్డు నందు లైఫ్ కేర్ ఆసుపత్రి వరకు ఈట్ రైట్ – వాక్ ర్యాలీని చేపట్టారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని ప్రజల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ ర్యాలీని నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. శారీరక ఆరోగ్యం కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ఎంతో అవసరమని, ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండి, పండ్లు, కూరగాయలు, ధాన్యాలు వంటి సహజ ఆహారాలను ఎక్కువగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ర్యాలీలో అధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, చేతిలో ప్లకార్డులు పట్టుకొని "ఈట్ రైట్ -- లివ్ హెల్తీ" వంటి నినాదాలతో ప్రజలకు సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, ఆహార భద్రత అధికారి సుధీర్, ఫుడ్ ఇన్స్పెక్టర్ వినీల్ కుమార్, విద్యా శాఖ ఏడీ సత్యనారాయణ మూర్తి, డా.కమల్ హాసన్, ఎంఈఓ, ఉపాధ్యాయులు, పీఈటీలు, ఏఎన్ఎంలు, ఆశాలు, ఆరోగ్య శాఖ సిబ్బంది, హోటల్ ఓనర్ లు, రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులు, పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పరకాల, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** పరకాల రూరల్ మండలం నాగారం గ్రామం లో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం రోజున మండల అధ్యక్షులు కాసగాని రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా. పగడాల కాళీ ప్రసాద్ రావు,బీజేపీ కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ డా. పెసరు విజయచందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్ లాల్,జిల్లా కోశాది కారి ఎర్రం రామన్న, కౌన్సిలర్ పూర్ణచారి, జిల్లా కౌన్సిల్ మెంబెర్ బాబూయాదవ్,మాజీ మండల అధ్యక్షులు పుట్ట రవీందర్, ముస్కె దేవేందర్,మండల ప్రధాన కార్యదర్శులు గుండె బోయిన నర్సయ్య, జంగిలి రాజేందర్,మండల కమిటీ సభ్యులు భాస్కర్, లింగయ్య, సంతోష్ రావు, మధుకర్ రెడ్డి, నగేష్,మల్లారెడ్డి,లింగయ్య, కొమురయ్య, వీరాస్వామి,రమేష్,నవీన్, శ్రీనివాస్ రెడ్డి, శశిధర్ రెడ్డి, క్రాంతి యాదవ్, బూత్ అధ్యక్షులు సురేష్,సదయ్య, సాంబయ్య, బిక్షపతి,మహేందర్ రెడ్డి, మొగిలి,సురేష్, రామకృష్ణ, శ్రీను,భగత్,సంపత్, రాంబాబు, రాజేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కెమిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడికి సన్మానం



**పరకాల, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** హన్మకొండ జిల్లా కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యకుడు గా నియమితులైన చందుపట్ల రాఘవరెడ్డి ని సోమవారం రోజున పరకాల మునిసిపాలిటీ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,19 వ వార్డ్ కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్,ఉపాధ్యక్షుడు ఒంటేరు శ్రవణ్,16 వ వార్డ్ కౌన్సిలర్ బండి శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మీడియా ఇంచార్జీ దార్న.వేణుగోపాల్, ఐలుపల్లి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రబ్బీ క్రీడాకు హర్షవర్ధన్ ఎంపిక

హర్షవర్ధన్ ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు



**గూడూరు,ఏప్రిల్ 06 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం అయోధ్య పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి హెచ్.హర్షవర్ధన్ ఈనెల 8,9,10న ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్ లో జరిగే జాతీయ స్కూల్ గేమ్స్ రగ్బీ క్రీడలో పాల్గొనడానికి హరవర్ధన్ ఎంపిక కావడం జరిగిందని,గత జనవరిలో డిడిహెచ్ డోర్నకల్ లో జరిగిన రాష్ట్రస్థాయి రగ్బీ క్రీడలో ఉత్తమ ప్రదర్శన కనబరచి జాతీయస్థాయికి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అయోధ్య పురం గ్రామ పెద్దలు భుక్య సుహాసిని అభిరాం నాయక్, భీమగాని శ్రీనివాస్,ఉప సర్పంచ్ బూరుగు సాయికుమార్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్,వ్యాయామ ఉపాధ్యాయుడు గూడెపు బిక్షపతి,ఉపాధ్యాయులు హర్షవర్ధన్ ను అభినందించారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**బెల్లంపల్లి, (జనంసాక్షి):** బెల్లంపల్లి పట్టణంలో సోమవారం బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బెల్లంపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షురాలు దార కళ్యాణి ఆధ్వర్యంలో పాత బస్టాండ్, రైల్వే స్టేషన్ వద్ద జెండా ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. పాత బస్టాండ్ వద్ద దార కళ్యాణి, రైల్వే స్టేషన్ వద్ద మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అమురాజుల శ్రీదేవి పార్టీ జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ ఆరవ తేదీన స్థాపించారని, రెండు సీట్లతో మొదలై ఇప్పుడు మూడోసారి కూడా అధికారంలో ఉండి నరేంద్ర మోడీ నేతృత్వంలో భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాలు యుద్ధాలతో సతమతం అవుతున్నా, భారతదేశం సుభిక్షంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కోడి రమేష్, జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, జిదుల రాములు, వడ్నాల స్వామి, ఎస్సీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎరుకల నర్సింగ్, సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి, సుక్క మల్లేష్, ఎర్రోజు శ్రీనివాస్, చింతకింది లావణ్య, పోతురాజుల శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఈట్ రైట్ వాక్ కార్యక్రమం విజయవంతం




మహబూబాబాద్ బ్యూరో , ఏప్రిల్ 06(జనం సాక్షి): ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు నిర్వహించే ఆరోగ్య వారంలో భాగంగా మొదటి రోజు సోమవారం ప్రజల్లో సురక్షిత ఆహారపు అలవాట్లు, పోష కాహారంపై అవగాహన, మరియు ఆహార భద్రత ప్రమాణాల అమలు పట్ల చైతన్యం కల్పించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఈట్ రైట్ వాక్ కార్యక్రమును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.బి రవి రాథోడ్ జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమం కళాకారుల బృందం ఆరోగ్య భద్రత పై పాటలు పాడుతూ డప్పు చప్పుళ్లతో పట్టణ కేంద్రంలోని జిల్లా కోర్టు వద్ద ప్రారంభమై ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబాబాద్ వరకు సాగింది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాకాధికారి డాక్టర్ రవి మాట్లాడుతూ ప్రజలకు శుభ్రమైన ఆహారం తీసుకోవడం, ఆహార పదార్థాల నిల్వ, వంటలో పరిశుభ్రత పాటించడం, కాలపరిమితి ముగిసిన ఆహార పదార్థాలను వాడకూడదని, పిల్లలు, గర్భిణీలు, వృద్ధులు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అలాగే ప్రజలు లైసెన్సు కలిగిన మరియు పరిశుభ్రమైన ఆహార కేంద్రాల నుంచే ఆహారం కొనుగోలు చేయాలని, ఆహార భద్రతపై అనుమానాలు ఉన్నచో సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని కోరారు.జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి ధర్మేంద్ర మాట్లాడుతూ ఈట్ రైట్ వంటి కార్యక్రమాలు ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి పెంపొందించడంలో సమాజంలో సురక్షిత ఆహార సంస్కృతిని నెలకొల్పడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ పురుషోత్తమ్ ఎంపిహెచ్ఈఓ లు శ్రీనివాస్, కేవీఎస్ స్వామి, తోట శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ లు రాజేందర్, శ్రీహరి, జిల్లా పౌర సంబంధాల అధికారి కళాకారుల బృందం, నర్సింగ్ కళాశాల విద్యార్థినిలు, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థినీలు, స్థానిక అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దరఖాస్తులను పట్టించుకోకుంటే పనిష్మెంటే

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి) :ప్రజా వాణిలో వచ్చిన ప్రజల దరఖాస్తులను పట్టించుకోకుంటే పనిష్మెంట్ ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను హెచ్చరించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన మొత్తం 80 దరఖాస్తులను స్వీకరించి, పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు. అనంతరం సంబంధిత శాఖల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. కాటారం సబ్ కలెక్టర్, డిపిఓ, డిఆర్డీఓ, పీఆర్ ఈఈ, మున్సిపాలిటీ, ఆర్డిఓ, విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ, విద్యాశాఖ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖలలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వచ్చే వారం లోగా పూర్తి స్థాయిలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తుల సమస్యల పరిష్కారంలో సరైన ప్రగతి లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి ప్రజలు వచ్చి ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, వాటి పరిష్కారంలో జాప్యం జరిగితే యంత్రాంగంపై ప్రజల నమ్మకం దెబ్బతింటుందని తెలిపారు. అందువల్ల ప్రతి అధికారి తమ విధులను బాధ్యతగా నిర్వర్తిస్తూ దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు విజయలక్ష్మి, ఆర్డిఓ హరికృష్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# బహుజన సభను విజయవంతం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ



బచ్చన్నపేట ఏప్రిల్ 6 ( జనం సాక్షి): ఈనెల 14 తారీఖున వరంగల్లో జరగబోయే బహుజన ఓరుగల్లు పోరు గర్జన సభను విజయవంతం చేయాలని బహుజన సమాజ్ వాది పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు తమ్మడి నవీన్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సభ పోస్టర్లు ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 14న వరంగల్‌లో కేడీసీ కాలేజ్ గ్రౌండ్ లో జరిగే సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు మడిపడిగ చంద్రశేఖర్ హాజరై మాట్లాడుతూ బహుజనులపై జరుగుతున్న అన్యాయాలు, దోపిడీ, రాజకీయ మోసాలకు ఇక చెక్ పెట్టే సమయం వచ్చిందని స్పష్టం చేశారు.ఇక మౌనం కాదు పోరాటమే మార్గం అంటూ బహుజన సమాజాన్ని ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు.డా బిఆర్.అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ బహుజన రాజ్యాధికారాన్ని సాధించే దిశగా ఈ సభ ఒక చారిత్రాత్మక గర్జనగా నిలుస్తుందని అన్నారు. ప్రస్తుత,గత ప్రభుత్వాలు బహుజనుల ఆశయాలను మోసం చేశాయని, వారి హక్కులను కాలరాసాయని తీవ్రంగా విమర్శించారు. ఇకపై బహుజనులు చూసే ప్రేక్షకులు కాదు, చరిత్రను రాసే నాయకులమని స్పష్టం చేశారు.ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి బస్తీ నుండి వేలాదిగా తరలివచ్చి వరంగల్ నేలపై బహుజన శక్తిని చూపించాలని పిలుపునిచ్చారు. ఈ సభ బహుజనుల ఆత్మగౌరవానికి నాంది పలికే పోరుగర్జనగా మారాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు మండల ప్రధాన కార్యదర్శి గొల్ల ఆనంద్,గందమాల చందు,కర్రె అశోక్,గొల్లూరి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు

# భారతీయ జనతా పార్టీ దేశంలోనే ఆదర్శమైన పార్టీ

## బుర్ర వెంకటేష్ గౌడ్



ఏప్రిల్ 6 ( జనం సాక్షి):భారతదేశంలో ఆదర్శాలకు సంస్కృతికి సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్న ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ బిజెపి అని చిట్యాల మండలాధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు భారతీయ జనతా పార్టీ జన సంఘ్ , జనతా పార్టీ నుండి 1980 ఏప్రిల్ 6వ తేదీన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి,లాల్ కృష్ణ అద్వానీ నేతృత్వంలో ఆవిర్భంచి నేటికీ 46 సంవత్సరాలు పూర్తికావస్తున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ జెండాను చిట్యాల మండల కేంద్రంలో గల బీజేపీ కార్యాలయంలో బిజెపి జెండా ఎత్తారు.అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ ఈరోజు ప్రపంచంలోనే ఎక్కువ సభ్యత్వాలు గలఅతిపెద్ద పార్టీగా బిజెపి అవతరించిందని 2 పార్లమెంటు సీట్లతోనే ప్రారంభమై వరుసగా మూడోసారి కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో అధికారంలో ఉండి అనేక సంక్షేమ పథకాలు అందించిన ఘనత మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దని 500 సంవత్సరాల క్రితం నెరవేరని అనేకమైనటువంటి సమస్యలను పరిష్కరిస్తూ దేశభక్తిని ప్రతి పౌరునికి అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నటువంటి ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని దేశం కోసం ధర్మం కోసం దేశ ప్రజల శ్రేయస్ కోసం బిజెపి పనిచేస్తుందని ప్రతి ఒక్కరు కూడా భారతీయ జనతా పార్టీనీ ఆదరించాలని వెంకటేష్ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్ బిజెపి సీనియర్ నాయకులు గజనాల రవీందర్ ఓదెల శ్రీహరి సాదా సదానందం గుర్రపు రవి రాయిని శ్రీనివాస్ చింతల రాజేందర్ కేంసారపు ప్రభాకర్ పల్లాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీజేపీ 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## బైక్ ర్యాలీ, జెండావిష్కరణ




తొర్రూరు ఏప్రిల్ 6 ( జనం సాక్షి): భారతీయ జనతాపార్టీ ( బీజేపీ)47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు తొర్రూరు రూరల్ మండలంలోని అమ్మాపురం గ్రామంలో బీజేపీ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.స్థానిక శివాజీ చౌక్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన బీజేపీ జెండావిష్కరణ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర పూర్వ కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ జెండా ఎగురవేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో కార్యకర్తల,నాయకుల బలిదానాల పునాదులపై నిర్మితమై,ఏకాత్మతా మానవతా వాదం,అంత్యోదయ సిద్ధాంతాలు ఆలంబనగా, క్రమశిక్షణ, అకుంఠిత దీక్ష,అంకిత భావానికి, ప్రతిరూపమై, దేశాభివృద్ధి మంత్రంలో నిరంతరం నిమగ్నమై నేడు ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా అవతరించిన బీజేపీ కార్యకర్తలుగా అందరికీ గర్వ కారణం అని,నవ భారత నిర్మాణం లో ప్రతి ఒక్కరూ విధిగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వాజ్ పాయ్, అద్వానీ ల చేతిలో పురుడోసుకున్న బీజేపీ నేడు నరేంద్ర మోదీ,అమిత్ షా ల సమర్థవంతమైన నాయకత్వం లో ధేశంలో మూడోసారి అధికారంలో కొనసాగుతూ ఇరవై రెండు రాష్ట్రాల్లో బీజేపీ తన మిత్ర పక్షాలతో అధికారంలో కొనసాగుతూ రాబోయే ఐదు రాష్ట్రాల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సర్వ శక్తులు ఒడ్డి కృషి చేస్తోందని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు గుండా సురేష్,కార్యక్రమ కన్వనర్ ఊర కేశవ్, వార్డు మెంబర్స్ గంధం యాకమ్మ,పురాణపు బాబా మహేష్,సిరిపాటి స్వామి, కడెం పాండు, కిన్నెర రాజ్ కుమార్,సిరిపాటి మహేష్,ఆకాశ్, గురుస్వామి, భద్రయ్య,లాలయ్య, సైదులు ప్రభాకర్, యాదమ్మ,సాయి గణేష్,వెంకన్న మహేందర్, గట్టు సుమలత, కిన్నెర నాగేష్, కిన్నెర శ్రీనివాస్.,.తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు




లక్ష్మణ చందా, ఏప్రిల్ 6 (జనం సాక్షి) మండలంలోని వడ్యాల్, రాచాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి ఆదిలాబాద్ జిల్లా పిప్పిరి గ్రామానికి సీఎం రేవంత్ రెడ్డి సభకు బయలుదేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నరేష్ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ కిరణ్ సింగ్ ఠాగూర్, రాచాపూర్ ఉప సర్పంచ్ పోశెట్టి, మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి పై కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి

## కంది కృష్ణారెడ్డివి దిగజారుడు రాజకీయాలు.

## బిఆర్ఎస్ మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 6 ( జనం సాక్షి):** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు కంది కృష్ణారెడ్డి చేస్తున్న ఆరోపణలు అర్థరహితమని కేవలం రాజకీయ లబ్ధి కోసమే తప్పుడు ప్రచారం చేస్తున్నారని బిఆర్ఎస్ సోషల్ మీడియా ఇన్చార్జ్ బోడ మురళి నాయక్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కంది కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షుడిగా ఉండి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి గ్రామాల్లో, తండాల్లో తిరిగిన విషయం అందరికి తెలిసిందేనని గుర్తు చేశారు. శ్రీలక్ష్మీ బోర్ వెల్స్ ద్వారా 142 బోర్లు వేయించినప్పుడు కృష్ణారెడ్డి స్వయంగా కొబ్బరికాయలు కొట్టారని అప్పుడు లేని అభ్యంతరం ఇప్పుడు ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. 2016-17 సంవత్సరంలో వేయించిన బోర్లకు సంబంధించిన బిల్లు సుమారు రూ. 93 లక్షలు అయితే ఇప్పుడు అది రూ. 15 కోట్లు ఎలా అయిందో కృష్ణారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఏదైనా సరే పెండింగ్ బిల్లులను క్లియర్ చేయాల్సిన బాధ్యత పాలకుల పై ఉంటుందని ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి కృష్ణారెడ్డి చొరవ తీసుకుని ఆ బిల్లులు పాస్ చేయించి బాధితులను ఆదుకోవాలి తప్ప, బురదజల్లడం సరికాదన్నారు.గత ప్రభుత్వంలో మంజూరు కాని బిల్లులను కూడా బిఆర్ఎస్ హయాంలోనే పరిష్కరించిన సందర్భాలు ఉన్నాయని ఆ కనీస అవగాహన కృష్ణారెడ్డికి లేకపోవడం విచారకరమని బోడ మురళి నాయక్ ఎద్దేవా చేశారు. ఏ ప్రభుత్వంలో ఉన్నా ప్రజలకు మంచి జరిగేలా పోరాడేవాడే నిజమైన ప్రజా నాయకుడని కక్ష సాధింపు రాజకీయాలు మానుకోవాలని ఆయన హితవు పలికారు.నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మా నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఎవరికి అన్యాయం చేసే వ్యక్తి కాదనిల

అందరిని అక్కున చేర్చుకునే గుణం ఆయనదని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు.

# కృషి విజ్ఞాన కేంద్రంతో రైతులకు మేలు

## రైతు సంఘం నాయకుడు వరికెల కిషన్ రావు.



**పరకాల, ఏప్రిల్ 6 (జనం సాక్షి):**హనుమకొండ జిల్లాకు మంజూరైన కృషి విజ్ఞాన కేంద్రం కేవీకే పరకాల డివిజన్ పరిధిలో ఏర్పాటు చేస్తే 100 కి పైగా గ్రామాల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తెలంగాణ రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం వల్ల రైతులకు ఆధునిక వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని, నూతన విత్తనాలు పంటల సంరక్షణ పద్ధతులు, ఎరువుల సరైన వినియోగం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. శిక్షణ ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించి, ఆర్థికంగా బలపడతారని పేర్కొన్నారు. పంటలలో వచ్చే వ్యాధులు, నివారణలో తక్షణ సలహాలు లభిస్తాయని, రైతులు తమ సమస్యలను నేరుగా నిపుణులతో చర్చించి పరిష్కారం పొందుతారని తెలిపారు. పశుసంవర్ధక, పౌల్ట్రీ, తోట పంటలు వంటి అనుబంధ రంగాలలో అవగాహన పెరిగి రైతుల ఆదాయం విస్తరిస్తుందని వివరించారు. కెవికె ద్వారా రైతులు మట్టి పరీక్షలు వాతావరణ సమాచారంపై అవగాహన, పంటల ప్రణాళికలో మార్గదర్శనం లభించడం వల్ల పంట నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని అన్నారు.

# ఘనంగా భాజపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పెద్దవంగర ఏప్రిల్ 06 (జనం సాక్షి )** భారతదేశం అభివృద్ధి వైపు నడవాలంటే బిజెపి పార్టీతోనే సాధ్యమని జిల్లా నాయకుడు రంగు రాము గౌడ్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ 46వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల అధ్యక్షులు కట్టోజు భాస్కరాచారి పార్టీ జెండాను ఎగురవేసి . ముందుగా మండల బీజేపీ కుటుంబ సభ్యులకు అందరికీ బీజేపీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో తొలినాళ్లలో పార్లమెంటులో కేవలం రెండు సీట్లు ఉన్నటువంటి సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి ఇందిరాగాంధీ భాజపాను హేళన చేస్తూ ఈ రెండు సీట్లతో మీరు ఏం సాధిస్తారు అని మాట్లాడిన సందర్భంలో అప్పటి భాజపా నేత అటల్ బిహారీ వాజ్పేయి , రోజురోజుకు కాంగ్రెస్ పరిస్థితి దిగజారుతూ, భారతీయ జనతా పార్టీ ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించడం గా కాకుండానే అత్యధిక స్థానాలతో పార్లమెంటులో అతిపెద్ద పార్టీగా ఉంటూ అధికారాన్ని చేపట్టిందని రాబోయే కాలంలో కూడా భారతీయ జనతా పార్టీ మాత్రమే అధికారంలో కొనసాగుతుందని భారతీయ జనతా పార్టీ కుటుంబ పార్టీ కాదని, ప్రజాస్వామ్య యుతంగా పార్టీ రాజ్యాంగ నిబంధనల ప్రకారం ముందుకు పోయే పార్టీ అని రోజురోజుకు పార్టీ కార్యకర్తలు అభిమానులు పెరుగుతున్నారు తప్ప తగ్గలేదని అన్ని వర్గాల ప్రజలు భాజపాను ఆదరించాలని రానున్న రోజుల్లో దేశంలోనే కాకుండా రాష్ట్రంలో కూడా అధికారంలోకి భారతీయ జనతా పార్టీ వస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తలారి సోమన్న,మండల ఉపాధ్యక్షులు ఆనంద్, కార్యదర్శి పగిడిపల రాజు,నాయకులు హరీష్,బాలు ,శేఖర్,సాగర్ ,మున్నా తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పెద్దవంగర ఏప్రిల్ 06(జనం సాక్షి )**రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని, అలా చేస్తేనే నష్టాలను నివారించుకోవచ్చని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. మొక్కజొన్నకు కనీస మద్దతు ధరగా 2400 చెల్లిస్తూ రైతులకు తక్షణ చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె ఆదేశించారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం పోచంపల్లి గ్రామంలో హక ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందుగానే కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ నిరంతరం కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాభివృద్ధి పనులకు శ్రీకారంఅంతకుముందు చిట్యాల గ్రామంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. గ్రామ అభివృద్ధికి ఈ భవనం కీలకమని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సేవలను సులభంగా అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు పరిపాలనా సేవలు ఒకేచోట అందుబాటులోకి రావడం వల్ల పారదర్శకత, వేగం పెరుగుతాయని చెప్పారు. గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక వసతుల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. చిట్యాల గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వేణుమాధవ్, పీఆర్ ఏఈ దయాకర్, ఏఓ స్వామి నాయక్, మండల అధ్యక్షులు ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి, నాయకులు తోటకూరి శ్రీనివాస్, గోపాల్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, దుంపల శ్యామ్, పంతులు, సతీష్, శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఐని శాలువాతో సత్కారించిన సర్పంచ్ సునీత కొమ్మాలు నాయక్

**గూడూరు,ఏప్రిల్06(జనంసాక్షి):**గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గా ఇటీవల పదవి బాధ్యతలు చేపట్టిన వర్మ వినయ్ కుమార్ ను సోమవారం గూడూరు మేజర్ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కారించినారు.వారి వెంట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,ఉప సర్పంచ్ చంటి స్వామి, ఎండీ రసూల్,రాసమల్ల యాకయ్య, పేరాల సురేందర్, వార్డు మెంబర్లు ఇనుముల యాకంబ్రం,వాంకుడోత్ శ్రీనివాస్,చీర కుమార్,ఎండీ షాజహాన్, తంగేళ్లపల్లి సునీల్,తదితరులు పాల్గొన్నారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ.గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లబ్ధిదారులకు మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ సహకారంతో సోమవారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ అందజేశారు.లబ్ధిదారులు పొనుగోటి సత్యనారాయణ 30000వేలు, సయ్యద్ మున్నీ 16000వేలు, కొడుపుగంటి అరుణ 18000వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరమని,పేదల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని,మానుకోట ఎమ్మెల్యే మురళీ నాయక్ పార్టీలకు అతీతంగా గూడూరు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ చంటి స్వామి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,ఎండీ రసూల్,వార్డ్ మెంబర్లు షాజహాన్, పేరాల సురేందర్, తంగేళ్లపల్లి సునీల్,, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# ఘనంగా బీజేపీ 46వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గూడూరు,ఏప్రిల్06(జనంసాక్షి):**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో భారతీయ జనత పార్టీ ఆధ్వర్యంలో 46వ,ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించి జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు చెల్పూరి వెంకన్న,మేరెడ్డి సురేందర్, జిల్లా నాయకులు మెరుగు మల్లయ్య,పడాల నాగరాజు,మండల నాయకులు సమ్మెట సుధాకర్,కోరే అనిల్, పాండవుల మల్లయ్య,వార్డ్ సభ్యులు, వాంకుడోత్ మైబు, శ్రీనివాస్,దేశు వినోదసురేష్ గుండెబోయిన మల్లేష్, బల్సుకురి సంపత్,సట్ల వెంకన్న,అడ్డూరి వెంకన్న,దయ్యాల ఉపేందర్, శివరాత్రి రాజు,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# పురుగుల మందు తాగి యువకుడు మృతి

## మద్యానికి బానిసై జీవితంపై విరక్తి కలిగి



**లక్ష్మణ చందా, ఏప్రిల్ 6 (జనం సాక్షి)** మండలంలోని చింతల్ చందా గ్రామానికి చెందిన బండల శైలేందర్ వయసు 31 సంవత్సరాలు శైలేందర్ అనే అతను గత రెండు సంవత్సరాల నుండి మద్యానికి బానిస అయ్యి ఇంట్లో కల్లు త్రాగడానికి పైసలు కావాలి అని తన తల్లితో గొడవ పడుతుండే వాడు అలాగే మార్చి 28, శనివారం రోజున మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు కూడా తన తల్లితో డబ్బులు గురించి గొడవపడి క్షణికావేశంలో జీవితంపై విరక్తి చెంది ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగగ తన తల్లి వెంటనే చూచి చికిత్స నిమిత్తము నిర్మల్ కు తరలించగా అక్కడి నుండి మెరుగైన చికిత్స నిమిత్తం ప్రతిభ హాస్పిటల్ నిజామాబాద్ కు తరలించినారు. మృతుడు చికిత్స పొందుతూ సోమవారం ఉదయము మూడు గంటల సమయంలో మరణించాడు. మృతుడి యొక్క తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రావణి తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు కేంద్రాలు

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి, ఏప్రిల్ 06(జనంసాక్షి)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కుఫెడ్ ఆధ్వర్యంలో ఎఫ్ఎస్సీఎస్ కొనుగోలు కేంద్రాన్ని చాకలి ఐలమ్మ వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేయగా, ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కజొన్న క్వింటాకు కనీసం రూ. 2400 చెల్లిస్తూ, రైతులకు చెల్లింపులు తక్షణమే జరిపేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు నిరంతరం జరగాలని సూచించారు. మార్కెట్ యార్డుల్లో రైతులకు టార్పాలిన్ కవర్లు అందుబా టులో ఉంచాలని, అదే విధంగా నాణ్యత కలిగిన మొక్కజొన్నలను మార్కెట్ కు తీసుకురా వాలని రైతులను సూచించారు. వ్యవసాయ రంగాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధంగా ఉం దన్నారు. ఈ కార్యక్ర మంలో మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల భాస్కర్, ప్రత్యేకాధికారి దివ్య, బ్యాంకు సిబ్బంది పుస్కూరి మధుకర్ రావు రాసాల దయాకర్, వేల్పుల వేణు, రాజు, నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, వీరమనేని యాకాంతరావు, ఎర్రబెల్లి రాఘవరావు, కూస భాస్కర్, గోనె అశోక్, గాదెపాక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పెద్దతండా (కే) గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ప్రారంభించారు.

# సమస్యల పరిష్కారానికి కలిసి పనిచేద్దాం

## గూడూరు సీఐ వినయ్ కుమార్



**కొత్తగూడ ఏప్రిల్ 6 జనంసాక్షి :** ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం శ్రమించే పోలీసులు కలిసి పనిచేసి సమాజ వికాసానికి తోడ్పడాలని గూడూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ వినయ్ కుమార్ పిలుపునిచ్చారు. గూడూరు సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కుమార్ ను టీయుడబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అధ్యక్షుడు షేక్ సల్మాన్ పాషా ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో సత్కరించి చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. మండలంలో చట్టాన్ని కఠినంగా అమలు చేయ డమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, వాటికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా సహకారం ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు.?ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం జిల్లా నాయకులు పాలడుగు శ్రీధర్, జంగాల వినయ్ కుమార్, మండల ఉపాధ్యక్షులు గోగు విజయ్ కుమార్, నాయకులు దేసి వెంకటేశ్వర్లు, బొజ్జ సునీల్, గిరిజన జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు వాసం వెంకటేశ్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి సంపత్



**మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా గూడూరు మండలం లోని వడ్డరిగూడెంకు చెందిన మాజీ ఉప సర్పంచ్ శివరాత్రి సంపత్ నునియమించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు భూక్యా ఉమా, మాజీ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ నియామకానికి సహకరించిన మాధవపెద్ది రమేష్ చంద్రారెడ్డి మాధవపెద్ది ప్రదీప్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టా వెంకన్న, డిసిసి కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, మండల నాయకులు ఓర్సు బిక్షపతి, భాగ్యలక్ష్మి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తునాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తానని శివరాత్రి సంపత్ తెలిపారు.

# రణదీవే 36 వ వర్ధంతికి ఘననివాళులు



**తాండూర్, ఏప్రిల్ 06(జనం సాక్షి)**సీఐటీయూ వ్యవసాపక అధ్యక్షులుకామ్రేడ్,బి .టీ .రణదీవే వర్ధంతి: 2026 ఏప్రిల్ 06 నసీఐటీయూ ఆధ్వర్యంలో తాండూరు ఐబి మండల కేంద్రంలో రణదీవే 36 వ వర్ధంతి సందర్భంగాపోటువకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు,దాగం రాజారాం సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి మాట్లాడుతూబి .టి రణదీవే ఆనాడు కార్మికుల కర్షకుల హక్కుల కోసం స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొనడం జరిగింది కార్మికుల సమస్యల పైన ప్రజల సమస్యల పైన నిరంతరం పోరాటం చేసిన నాయకులు ఆయన బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు బ్రిటిష్ కాలంలోనే ముంబైలో కార్మిక సంఘాలు స్థాపించి అనేక పోరాటాలకు నాయకత్వం వహించారు. భారతదేశంలో మొట్టమొదటి అఖిలభారత ట్రేడ్ యూనియన్ జాతీయ నాయకుడిగా ,1970లో బాధ్యతలు నిర్వహించారుఏర్పడిన నాటినుండి 1991 వరకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు)కార్మికుల ప్రయోజనాలే తప్ప సొంత జీవితం పట్ల ఆసక్తి లేని నిస్వార్థ నేత రణదీవే తన తండ్రి హత్యక్రియలకు కూడా వెళ్లకుండా కార్మిక పోరాటంలో ఉన్న తీరు కార్మిక వర్గానికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతకు నిదర్శనంబి .టి .ఆర్ మహా ధైర్యశాలి. 1931లో గాంధీజీ బొంబాయిలో ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సమయంలో బి టి ఆర్ ధైర్యంగా వేదిక ఎక్కి భగత్ సింగ్ ఉరిశిక్ష, మీరాట్ కుట్ర కేసు విషయంలో గాంధీజీ వైఖరిని బహిరంగంగానే విమర్శించారు, ఆటంకాలను సైతం అవకాశాలుగా మార్చుకోగలిగిన నైపుణ్యాలు ఆయనవి అతను 1940లో అరెస్టు చేసి జైల్లో ఉంచిన సందర్భంగా అక్కడ కూడా ఖైదీల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. తన జీవితాంతం కార్మిక వర్గ ఐక్యత కోసం కృషి చేశారు. ఒకపక్క కార్పొరేట్ల ఆస్తులు ఇబ్బడి ముబ్బడిగా పోగుపడుతుంటే మరోపక్క ఆకలి ,పేదరికం, ఆకలి చావులు రైతంగా ఆత్మహత్యలు, నిరుద్యోగం రోజురోజుకు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా విశాల ఐక్య కార్మిక ఉద్యమాన్ని నిర్మించడమే భేటీ.ఆర్ కి మనం అర్పించే నిజమైన నివాళి. ఆ దిశగా కృషిని కొనసాగిద్దాం. జోహార్ .రణదీవే జోహార్ ,జోహార్ ఈ కార్యక్రమంలో నాయకులు మరియు కార్మికులు తన్నీరు శ్రీను, ధర్మరాజుల వెంకటేష్, ఇందూరి మల్లయ్య, వడ్నాల చందు, సదుల రవీందర్, శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు.

# అదిలాబాద్ జిల్లాకే ప్రభుత్వ యూనివర్సిటీ

## సీఎం రేవంత్ రెడ్డి చారిత్రాత్మక ప్రకటనకు హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థి లోకం



**నెరడిగొండ ఏప్రిల్6(జనంసాక్షి):**అదిలాబాద్ జిల్లా విద్యార్థుల దశాబ్దాల నాటి కల నెరవేరబోతోంది. జిల్లా కేంద్రంలోనే ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చారిత్రాత్మక ప్రకటన చేశారు. సోమవారం ఆదిలాబాద్లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతు 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా జరిగిన సభలో ముఖ్యమంత్రి ఈ కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. జిల్లాలో యూనివర్సిటీ లేకపోవడంతో ఆదివాసీ, గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం హైదరాబాద్, నిజామాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. దీనివల్ల విద్యార్థులు ఆర్థికంగా, ప్రయాణ పరంగా తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై గత కొంతకాలంగా విద్యార్థి సంఘాలు,సామాజిక కార్యకర్తలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ పోరాటం చేస్తున్నారు. జాతీయ మానవ హక్కుల కమిటీ జిల్లా సభ్యులు పలుమార్లు అధికారులకు,ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు సమర్పించారు. గతంలో జిల్లాకు రావాల్సిన గిరిజన యూనివర్సిటీ ములుగుకు తరలిపోవడంతో జరిగిన అన్యాయాన్ని కూడా వారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. కొత్తగా మంజూరు చేసే యూనివర్సిటీని నిర్మల్ జిల్లాకు కాకుండా అదిలాబాద్ జిల్లాలోనే ఏర్పాటు చేయాలని నిరంతరం డిమాండ్ చేశారు. ఇటీవల మార్చి 7న నేరడిగొండ మండలానికి విచ్చేసిన జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావును రాథోడ్ సందీప్ బృందం కలిసి వినతి పత్రం అందజేసింది. అదిలాబాద్ జిల్లాలో గిరిజన,ఆదివాసీ విద్యార్థులు అధికంగా ఉన్నారని,ఉన్నత చదువుల కోసం ఇతర జిల్లాలకు వెళ్లడం వల్ల పేద విద్యార్థులు చదువులు మధ్యలోనే మానేయాల్సి వస్తోందని వివరించారు. దీనిపై స్పందించిన మంత్రి, సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూల నిర్ణయం వెలువడింది. జిల్లా కేంద్రంలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. యూనివర్సిటీకి అవసరమైన భూ సేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. యూనివర్సిటీ ఏర్పాటుతో జిల్లాలో ఉన్నత విద్య అవకాశాలు పెరగడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే మళ్లీ జిల్లాకు వచ్చి యూనివర్సిటీ పనులకు స్వయంగా శంకుస్థాపన చేస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ప్రకటనపై జిల్లావ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

# సిర్పెల్లిలో అగ్నిప్రమాదం: రైతు నిలువునా మునిగే



కుబీర్, ఏప్రిల్ 06, (జనంసాక్షి): కుబీర్ మండలం సిర్పెల్లి (హెచ్) గ్రామంలో సోమవారం వేకువ జామున 3 గంటల సమయంలో ఘోర అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదవశాత్తు అంటుకున్న నిప్పుతో చేతికొచ్చిన మొక్కజొన్న పంట పూర్తిగా దగ్ధమైంది. బాధిత రైతు జాదవ్ దత్తురామ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇటీవల మొక్కజొన్న కోత పూర్తి చేసి, అమ్మకానికి సిద్ధంగా ఉంచేందుకు పొలంలోనే కుప్పలు వేశారు. అయితే, ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పంట మొత్తం కళ్ళముందే బూడిదైంది. ఈ ప్రమాదంలో సుమారు 1.50 లక్షల రూపాయల మేర నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు. అప్పులు చేసి పండించిన పంట చేతికొచ్చే సమయంలో ఇలా అగ్నికి ఆహుతి కావడంతో రైతు కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది. విషయం తెలుసుకున్న ఆర్ఐ నరేష్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. దగ్ధమైన పంటను పరిశీలించి పంచనామా నిర్వహించారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నారు.

# ప్రజావాణి ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్ ఎం.డెవిడ్**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 06(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎం. డెవిడ్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో లోకేశ్వర్ రావుతో అదనపు కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతతో పని చేయాలని తెలిపారు. ప్రజావాణికి వచ్చిన ప్రతి వినతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం అర్జిదారుల నుంచి వివిధ సమస్యలపై ధరఖాస్తులు స్వీకరించారు. కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన బేతి సునంద తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని వినతి సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం చోర్‌పల్లి గ్రామానికి చెందిన కొమ్ము విజయ తన భర్త మరణించడంతో వితంతువు పింఛన్ మంజూరు చేయాలని కోరారు. రెబ్బెన మండలం వంకులం గ్రామానికి చెందిన కమిటే శంకర్ తనకు దివ్యాంగుల పింఛన్ మంజూరు చేయాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందిన జాదవ్ రోహిదాస్ తన వ్యవసాయ భూమి ఓపెన్‌కాస్ట్ గనుల కారణంగా ముంపుకు గురవుతున్నందున నష్టపరిహారం చెల్లించాలని కోరారు. తిర్యాని మండలం గంభీరావుపేట గ్రామానికి చెందిన లింగం పెళ్లి చిన్నమ్మ తన పట్టా భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించాలని దరఖాస్తు చేసుకున్నారు. రెబ్బెన మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన మన్నెంపల్లి అరుణకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వినతి సమర్పించారు. కౌటాల మండలం గురుడుపేట గ్రామానికి చెందిన చల్ల లక్ష్మి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ

- విధ సమస్యల పరిష్కారం కోరుతూ ఫిర్యాదులు అందజేసిన నగర ప్రజలు
- విధ విభాగాలకు చెందిన 86 ఫిర్యాదుల స్వీకరణ



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 6(జనంసాక్షి):** ప్రజావాణి( గ్రీవెన్స్) కార్యక్రమం సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో జరిగింది. ఈ సందర్భం గా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా :టౌన్ ప్లానింగ్28, ఇంజనీరింగ్20, రెవిన్యూ14,హెల్త్ ఢ శానిటేషన్14,నీటి సరఫరా10 మొత్తంగా 86 వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, (అడ్మిన్)పన్నుల అధికారి రామకృష్ణ, ఎం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**కాసిపేట ఏప్రిల్ 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ 47 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం కాసిపేట మండలంలోని దేవాపూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ ఆరవ తేదీన స్థాపించారని రెండు సీట్లతో మొదలైన భారతీయ జనతా పార్టీ మూడోసారి కూడా అధికారంలో కొనసాగుతూ నరేంద్ర మోదీ గారి,నేతృత్వంలో భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో తీసుకెళ్తున్నారని అన్నారు. 7వ స్థానంలో ఉన్న జీడీపీ మూడవ స్థానంలో ఉందని రాబోయే రోజులలో నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో విశ్వ గురు గా ఎదగడానికి అడుగులు వేస్తుందన్నారు. ప్రపంచ దేశాలు యుద్దాలతో సతమతం అవుతుంటే నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం సుభిక్షంగా కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు దేవునూరి సంతోష్ , దోమల రామచందర్, పొలగాని పోషన్న, కామెర రాజేష్ , ఆయిల్ సురేందర్, జాడి వెంకటేష్, సూత్రాల కార్తీక్, జాడి లింగన్న ,దీపక్ ,బాలాజీ , మహేష్ , నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం



**శాయంపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శాయంపేట మండలం మైలారం గ్రామంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ చేతుల మీదుగా పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పార్టీ స్థాపకుల త్యాగాలు, సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ నరహరిశెట్టి రామకృష్ణ, దేశాభివృద్ధి దిశగా బిజెపి చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాయరాకుల మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బాసని విద్యాసాగర్, ఉప్పు రాజు,పాల్గొన్నారు.

## గురుకుల సీట్ల ప్రభంజనం శ్యామ్ మోడల్




**కౌటాల ఏప్రిల్ 06 (జనంసాక్షి):** పాఠశాలలోనే కాదు పోటీ పరీక్షల్లో కూడా సత్తా చాటుకున్న విద్యార్థులు. మండలంలోని శ్యామ్ మోడల్ ప్రయివేట్ పాఠశాలలో ఏకంగా 36మంది విద్యార్థులు ఇటీవల విడుదల చేసిన గురుకుల ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించారు. 5వ తరగతి ప్రవేశ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడంతో విద్యార్థుల తల్లి తండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ప్రతి సంవత్సరం గురుకుల, నవోదయ, సైనిక్ ప్రవేశాల కోసం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ప్రిన్సిపాల్ తిరుపతి తెలిపారు. గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్,పాఠశాల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## మాదారంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం



**తాండూర్, ఏప్రిల్ 06(జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా : తాండూరు మండలం మాదారం పంచాయతీ పరిధిలో సర్పంచ్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శ్రీ సూరం రవీందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా సూరం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించే ఉపాధి హామీ పనులను జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని , ఎవరికైతే జాబ్ కార్డు లేకుండా ఉన్నవారు ఉంటే జాబ్ కార్డు కు అప్లై చేసుకోవాలని తెలియజేస్తుసారు. అదే విధంగా ఉపాధి హామీ పనులకు వాచీ వారికి త్రాగు నీరు అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లక్ష్మీ , కాంగ్రెస్ నాయకులు మీసా శంకర్, మీనుగు క్రిష్ణ,బుతుకూరి కమలాకర్, పుప్పాల శ్రీనివాస్,ఇప్ప శంకర్,సిరికొండ సత్యనారాయణ, టి. ఈ సందీప్, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్,మెట్ పుష్ప ,ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

## ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రం అందజేసిన మద్దులపల్లి గ్రామ సర్పంచి



**కాళేశ్వరం , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం లోని మద్దులపల్లి గ్రామంలో గోదావరి తీరాన వెలసిన మల్లన్న దేవునికి ఆలయం నిర్మించడం, అలాగే వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జూలై 6 వరకు జరుగు గోదావరి నది పుష్కరాల కు గోదావరి తీరంలో పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాలని మద్దులపల్లి గ్రామ సర్పంచ్ ఎల్లుల సరిత సోమవారం కాళేశ్వరం వచ్చిన రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ వినతిపై స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ సంబంధిత సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

**కొన్నె సర్పంచ్ కోడూరు స్వర్ణలత శివకుమార్ గౌడ్**

**బచ్చన్నపేట ఏప్రిల్ 6 (జనంసాక్షి):** మనుషులు ఆరోగ్యంగా ఉంటేనే ఏ పని అయినా చేయగలుగుతారని ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు ఎంతో అవసరమని బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామ సర్పంచ్ కోడూరు స్వర్ణత శివకుమార్ గౌడ్ అన్నారు. సోమవారం గ్రామంలోని అంగన్వాడి పాఠశాలలో ఆరోగ్య కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సర్పంచ్ అధ్యక్షత వహించిన మాట్లాడుతూ గ్రామంలోని బాలింతలకు గర్భిణీలకు గుడ్లు బాలామృతం సక్రమంగా పంపిణీ చేయాలని అంగన్వాడీ టీచర్లకు సూచించారు. పిల్లలకు సర్పంచ్ చేతుల మీదుగా యూనిఫామ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ చల్ల కమలాకర్. వార్డు మెంబర్లు ప్రదీప్. నరేష్. శ్రీనివాస్. కమల. అంగన్వాడీ టీచర్లు ఉషారాణి. విజయ. కార్యదర్శి భాగ్యరాజ్. ఏఎన్ఎం పద్మ. ఆశా వర్కర్లు. తల్లులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉచిత చెస్ట్ ఎక్స్ రే పరీక్షలను

## ప్రజలు వినియోగించుకోవాలి

**చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని సరోజ**



**చెన్నారావుపేట, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** ప్రభుత్వం తలపెట్టిన ఉచిత చెస్ట్ ఎక్స్ రే పరీక్షలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. సోమవారం గురిజాల గ్రామంలో సర్పంచ్ బండారి చందర్ ఉచిత చెస్ట్ ఎక్స్ రే పరీక్షలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. మూడు వారలకంటే ఎక్కువ కాలం తీవ్రమైన దగ్గు ఉన్న, ఛాతిలో నొప్పి, దగ్గినప్పుడు రక్తం లేదా కఫం పడటం, అలసటగా ఉండటం, ఆకలి లేకపోవటం, అనుకోకుండా బరువు తగ్గటం లాంటి లక్షణాలు ఉన్నవారు అశ్రద్ధ చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. పైన తెలిపిన లక్షణాలు ఉన్నవారు తెమడ పరీక్షతో పాటు చెస్ట్ ఎక్స్ రే పరీక్ష చేపించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సహజ, హెల్త్ సూపర్ వైజర్ రామేల్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# 5వ,తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**కొత్తగూడ ఏటిడిఓ భాస్కర్**



**గూడూరు, ఏప్రిల్06 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మచ్చర్ల శివారు బేతంచెర్ల గ్రామంలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలో 5వ,తరగతి విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముయ్యబోయిన వెంకన్న అధ్యక్ష తన వీడ్కోలు సమావేశం జరిగినది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడ ఏటీడీఓ ఆర్ భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఈ వీడ్కోలు సమావేశాలు అనేటివి హైస్కూల్ పరిధిలోనే జరుగుతాయాని,కానీ దానికి భిన్నంగా ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలును జరుపుకోవడం అభినందనీయమని,పదవ తరగతిలో ఆశించిన ఫలితాలు గిరిజన సంక్షేమ శాఖలో ఉన్నందున పిల్లల్ని ఇట్టి పాఠశాలలో ప్రవేశం కల్పించగలరని దానికి తల్లిదండ్రులు గ్రామస్తులు సహకరించాలని కోరారు. అలాగే గ్రామంలోని పాఠశాల గొప్పతనాన్ని, గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకొస్తున్న పాఠశాల హెడ్మాస్టర్ ముయ్యబోయిన వెంకన్న ను ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పే యూనిట్ హెడ్మాస్టర్ అమృత,గ్రామ సర్పంచ్ కొట్టెం వసంత కృష్ణ, ఎస్ సి ఆర్పిలు వాలు,హెచ్ శ్రీనివాస్,ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, ఆల్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐలబోయిన వీరయ్య,ఉపాధ్యాయులు సుంచ లక్ష్మయ్య,రేగ సాంబయ్య, గ్రామ పెద్దలు ఈసం రామయ్య,అంగన్వాడి టీచర్ తిరుపతమ్మ,రేగ పాపయ్య,ఈసం విమలత, కొట్టెం స్వాతి,అశ్విని,ఈసం పల్లవి,అంగన్వాడి ఆయా కొట్టెం పూలమ్మ,ఊకె రామ, మనోజ్,నవీన్,లక్ష్మయ్య, ఈసం అశోక్,పటేల్,సోలశీ నిరోషా,అఖిల,స్వర్ణలత, వెంకన్న,సునీల్,గ్రామస్తులు పాల్గొన్నారు. ి

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

**చెన్నూర్ ఏప్రిల్ 6 (జనంసాక్షి):** చెన్నూర్ మండలం కిష్టంపేటలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర గౌడ్ పాల్గొని పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు రాపర్తి వెంకన్న, కౌన్సిలర్ ఏతం శివకృష్ణ, సింగారపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి



**నిర్మల్ రురల్, ఏప్రిల్ 06, (జనంసాక్షి):** నిర్మల్ నియోజక వర్గంలోని నిర్మల్ టౌన్, నిర్మల్ రూరల్, సారంగాపూర్, దిలావర్ పూర్, నర్సాపూర్, లక్ష్మణ్ చందా, మామడ, సొన్ మండలాలకు చెందిన 102 మంది లబ్దిదారులకు రూ. 25,86,000/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి సత్యనారాయణ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జిల్లా పట్టణ బీజేపీ నాయకులు, పట్టణ అధ్యక్షులు, పట్టణ కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన భాజపా సీనియర్ నాయకుడు సత్యనారాయణను పరామర్శించిన బీజేపీ నేతలు



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్ 06, (జనంసాక్షి):** భాజపా సీనియర్ నాయకుడు తోట సత్యనారాయణ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసిందే. సుమారు పదిరోజుల క్రితం జరిగిన ఈ ప్రమాదంలో ఆయన కాలుకు గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. ప్రస్తుతం ఆరోగ్యం మెరుగుపడటంతో ఇంటికి చేరుకుని విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె. అంజుకుమార్ రెడ్డి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకుని, ఆయన ఆరోగ్య పరిస్థితిని విచారించారు. సత్యనారాయణ త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సామ రాజేశ్వర రెడ్డి సహా పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

**టేకుమట్ల ఏప్రిల్ 06 (జనంసాక్షి):** వెంకట్రావుపల్లి ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో 2025-2026 విద్యా సంవత్సరం వార్షిక దినోత్సవ వేడుకల కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు దాస్యపు సురేష్ బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్.పి.హెచ్.ఎస్ వెంకట్రావుపల్లి ఇన్చార్జి హెచ్ఎం ఉప్పల రవీందర్ ఉపాధ్యాయ బృందం , ఎంపీపీస్ జోడుపల్లి హెచ్ఎం గంధం శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ శ్రీమతి శ్రీ చంద్రకళ మొగలి గార్లు, ఆపీసీసీ చైర్ పర్సన్ శ్ మంజుల రవి , నేరెళ్ళ ఓం నారాయణ గౌడ్ , అన్నవేనా కుమార్, ఉపాధ్యాయ బృందం పిల్లల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు వార్షిక దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముగ్ధుడైన గ్రామ సర్పంచ్ శ్ చంద్రకళ మొగిలి ప్రత్యేకంగా ఐదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు మరియు పెన్నులు ప్రధానం చేశారు.

# ఘనంగా బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**భీమదేవరపల్లి ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ కేంద్రంలో బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ ఆవిర్భావం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూరు లో పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని తెలిపారు. పేదల సంక్షేమం,యువతకు అవకాశాలు మహిళా సాధికారత రైతుల అభివృద్ధి వంటి రంగాల్లో కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని వివరించారు. పార్టీ స్థాపకుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి కార్యకర్త సేవాభావంతో ప్రజల మధ్య పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి పార్టీ భావజాలాన్ని తీసుకెళ్లడం ద్వారా బలమైన భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, భీమదేవరపల్లి సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, కొత్తకొండ సర్పంచ్ రమా రమేష్, నాయకులు ఊస కోయిల కిషన్, శనిగరపు ఐలయ్య, గుండెల్ని సదానందం, దొంగల వేణు, చిదురాల రమేష్,దుర్గా సింగ్,దొంగల రాణా ప్రతాప్,బొజ్జపురి పృథ్వీరాజ్, మహిళా నాయకురాలు అంబీర్, కవిత,బొల్లంపల్లి శ్యామ్,అయితె సాయి,రచ్చ జ్ఞానేశ్వర్,సింగం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భా దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భా దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షుడు తడుక వినయ్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి బిజెపి మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకుడు తడుక అశోక్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ సాధారణ కార్యకర్తల పట్టుదలతో ఎదుగుతూ దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించిన పార్టీ బిజెపి పార్టీ అని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ 1980 ఏప్రిల్ 6న స్థాపించబడిందన్నారు. అప్పటినుండి కార్యకర్తలు అండదండలతో పార్టీ బలోపేతంగా మారిందన్నారు. ప్రారంభ దశలో రెండు ఎంపీ స్థానాలతో ప్రారంభమైన పార్టీ ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుంటూ క్రమంగా తన బలాన్ని పెంచుకుందన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి తన సత్తాను చాటుకుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు ఓరుగంటి రాజు, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నాగరాజు, మండల ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్, బత్తిని కుమారస్వామి, కార్యదర్శి ఓదెల అశోక్, కోశాధికారి మనోహర్, సీనియర్ నాయకులు ఓల్లే పర్వతాలు, నాయకులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు చేసుకోండి

**కౌటాల (జనంసాక్షి):** షెడ్యూల్ కులాల సేవ సహకార సంస్థ ఆధ్వర్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో స్వయం ఉపాధి పథకం క్రింద రూ. 1,50,000/- వరకు వార్షిక ఆదాయం కలిగిన వారికి లోన్ మంజూరు చేయుటకు దరఖాస్తులు ఆన్లైన్లో సమర్పించుటకు ఈ నెల 8 తేదీ వరకు అవకాశం ఉందని, ఉత్సాహవంతులు ఇట్టి అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో కోట ప్రసాద్ తెలిపారు.

# ఎర్లీ బర్డ్ ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీపై ప్రత్యేక దృష్టి సారించాలి

- వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

**వరంగల్ బ్యూరో, ఏప్రిల్ 06(జనంసాక్షి):** నగరంలో ఆస్తి పన్ను వసూళ్లను మరింత పెంచేందుకు “ఎర్లీ బర్డ్” పద్ధతిలో అందిస్తున్న 5 శాతం రాయితీపై ప్రత్యేక దృష్టి సారించాలని వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులకు సూచించారు. సోమవారం నగర ప్రధాన కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేయర్ మాట్లాడారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పన్నుల వసూళ్లలో అధికారులు చూపుతున్న కృషిని అభినందిస్తూ, ఇదే ఉత్సాహంతో లక్ష్యాలను పూర్తిచేయాలని కోరారు. నగర అభివృద్ధికి ఆస్తి పన్ను ప్రధాన ఆదాయ వనరుగా నిలుస్తుందని పేర్కొన్న మేయర్, పన్ను చెల్లింపులో ప్రజలకు అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. ఎర్లీ బర్డ్ రాయితీ ప్రయోజనాలను ప్రతి పన్నుదారునికి చేరవేసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఇంకా, బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పన్ను చెల్లింపుల్లో నిర్లక్ష్యం చూపుతున్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డోర్-టు-డోర్ సర్వేలు, ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి వసూళ్లను వేగవంతం చేయాలని చెప్పారు.ఆన్‌లైన్ చెల్లింపులను ప్రోత్సహిస్తూ, పన్నుదారులకు సౌకర్యవంతమైన సేవలు అందించాలని మేయర్ సూచించారు. నగర ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు చెల్లించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ తెలంగాణలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నును ఏప్రిల్ 30 లోపు ముందస్తుగా (ఎర్లీ బర్డ్ స్కీమ్) చెల్లించే వారికి 5% రాయితీ లభిస్తుందని నగర పరిధిలోని ఆస్తి పన్ను చెల్లించే యజమానులకు వర్తిస్తున్నందున అట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని, పాత పన్ను బకాయిలకు ఈ రాయితీ వర్తించదనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని, పన్నులను ఆన్‌లైన్, మీ-సేవ కేంద్రాల ద్వారా చెల్లించవచ్చునని, నగరంలో సుమారు రూ. 80 కోట్ల నల్లా పన్ను బకాయిలు పెండింగ్ లో ఉన్నాయని అట్టి వసూళ్లు చేపట్టాలని, వివిధ నిర్మాణాలకు చెందిన డీవియేషన్ జాబితా ను టౌన్ ప్లానింగ్ విభాగం వారితో సమన్వయం చేసుకొని అట్టి జాబితాను తెప్పించుకొని వాటికి టాక్స్ రివిజన్ చేసి వసూళ్లు జరిపేలా చూడాలని



గత సం.అలా చేయకపోవడం వల్ల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వసూళ్లు జరిపామని ఈ సారి అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నామని ఐనప్పటికీ గత సం.తో పోలిస్తే కొంత శాతం తక్కువగా వసూళ్లు జరిగాయని ఇలా జరుగకుండా ఉండడానికి ఇప్పటి నుండి నెల వారి లక్ష్యాలను నిర్దేశించుకుని పన్ను వసూళ్లు చేపట్టాల్సిన అవసరం ఉందని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్ సిఎంహెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి సమ్మయ్య (అడ్మిన్) పన్నుల అధికారి రామకృష్ణ ఎంహెచ్ఓ డా.రాజేష్ హెచ్ఓ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

## ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సంకీర్త్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదివాస్ లక్ష్యమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ప్రజాదివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుండి మొత్తం 18 దరఖాస్తులను స్వీకరించారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేశారు. ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ, సంబంధిత పోలీస్ స్టేషన్ల సిఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన దిశానిర్దేశం చేశారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఎలాంటి పైరవీలు లేకుండా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలోనే ప్రజలకు న్యాయం జరుగుతుందని, శాంతి భద్రతలను కాపాడుతూ ప్రజలకు మరింత చేరువగా ఉండడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, సంబంధిత అధికారుల సహకారంతో వాటిని త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఎస్పీ పేర్కొన్నారు.

# కాళేశ్వరంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి పర్యటన

**కాళేశ్వరం , (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కాళేశ్వరంలో సోమవారం సాయంత్రం దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ పర్యటించారు. సరస్వతి అంత్య పుష్కరాలు మే 21 నుంచి జరగనున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన అభివృద్ధి ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. సరస్వతి అంత్య పుష్కరాల అభివృద్ధి పనుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 21 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కొద్ది రోజుల క్రితం అధికారులు , కాంట్రాక్టర్లతో హైదరాబాదులో సమావేశమై పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 30 లోపు పనులు పూర్తి చేస్తామని అధికారులు, కాంట్రాక్టర్లు మంత్రికి హామీ ఇచ్చినప్పటికీ ఆ పనులు నత్త నడకగా సాగుతుండడంతో దేవదాయ శాఖ ముఖ్య కార్యదర్శి ఆ పనుల పురోగతిని సమీక్షించడానికి సోమవారం కాళేశ్వరం విచ్చేశారు. వీఐపీ ఘాట్



సందర్శించిన అనంతరం ఆలయం వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఒక కోటి 20 లక్షలతో మ్యూజియం , 45 లక్షలతో అక్షరాభ్యాస మండపం , 60 లక్షలతో భక్తులు సేదతీరే షెడ్డు , కోటి 20 లక్షలతో ఆలయం ప్రాకారం లోపల పనులు , 20 లక్షలతో ఆలయానికి శాశ్వత విద్యుత్ సౌకర్యం , 18 లక్షలతో అర్చకులకు టాయిలెట్ల నిర్మాణం , 30 లక్షలతో నాగేంద్ర స్వామి ఆలయ ఆధునీకరణ మొదలగు పనులు ప్రారంభమైన నేపథ్యంలో వాటిని పరిశీలించి త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు , దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి , భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ , ఎస్పీ సాయి సంకీర్త్ , కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ , ఆలయ కార్య నిర్వహణ అధికారి మహేష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కళాకారులకు గుర్తింపు కార్డులు, ఉద్యోగ అవకాశాలు కల్పించాలి:డా. ఇస్లావత్ వెంకన్న



**మహబూబాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రముఖ చిత్రకారుడు డాక్టర్ ఇస్లావత్ వెంకన్న (రాక్ ఆర్టిస్ట్) జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పి. రాజేంద్రప్రసాద్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న కళాకారులందరిని ప్రభుత్వం గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. అనేక సంవత్సరాలుగా వివిధ కళారంగాలలో ప్రతిభ కనబరుస్తున్న కళాకారులకు ప్రభుత్వ శాఖల్లో తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించి వారికి ఆర్థిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కళాకారులు సమాజానికి సాంస్కృతిక వారసత్వాన్ని అందిస్తున్నారని, వారి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు రామారావు, జొన్నయ్య పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత

- అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 6 (జనంసాక్షి):** జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫెరెన్స్ హాల్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా... జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా (286) ఆర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యలకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని , అదే విధంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వాటిని వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఇందులో కొన్ని దరఖాస్తులు ఇలా ఉన్నాయి.. గిన్నిగడ్డ, జనగామ ప్రాంతానికిచెందిన దైదా స్వప్న నేను చాలా నిరుపేద కుటుంబశీ, నా భర్త మరణించినారు, నేను పిల్లలతో జీవనం కొనసాగిస్తున్నారు పురాతన ఇల్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నది కావున నాకు ఇందిరమ్మ పథకం క్రింద ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ దరఖాస్తు చేయలేనిది. గుమ్మడవెల్లి గ్రామపంచాయతీ, లిం గాల గణపురం మండ లం, జనగామ జిల్లా గ్రామ రైతులు ఈ సీజన్లో కూడా కళ్లెం ద్వారానే గ్రామంలో ధాన్యం కొను గోలు కేంద్రం ఏర్పాటు చేయాల్సిందిగా విన్నవిం చగా, ఆ గ్రామంలో పిఏసిఎస్ కళ్లెం వారి ద్వారా అనుమతినిచ్చి కొనుగోలు కేంద్రం ప్రారంభించగలరని కోరుతూ దరఖాస్తు సమర్పించారు, జీడికల్ గ్రామం లింగాల గణపురం మండలం జనగామ జిల్లా న్యూ వాసి కొండ బోయిన



శోభ భర్త దశరథ ముగ్గురు పిల్లలతో జీవనం సాగిస్తున్నాను నాకు, ఏలాంటి భూములు లేవు ప్రస్తుతం నేను అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నాను, కావున దయచేసి నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయగలరని కోరుతూ విన్నవించారు,ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్ షోలోన్ , ఆర్డీఓ (స్టేషన్ఘన్పూర్) వెంకన్న, డీఆర్డీఓ వసంత, వివిధ శాఖల సంబంధిత జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు

# నడిపిన వ్యక్తులకు జరిమానా

**శాయంపేట , (జనంసాక్షి):** శాయంపేట పోలీసుస్టేషన్ పరిధిలోమద్యం తాగి వాహనాలు నడిపిన కేసులో పట్టుబడిన వక్తులకు , రోడ్లపై న్యూసెన్స్ చేసిన వ్యక్తులకు, బహిరంగ ప్రదేశాలలో మద్యం త్రాగిన వక్తులకు, ఇంచార్జ్ మెజిస్ట్రేట్ శైలజ జరిమానా విధించినట్లు శాయంపేట ఎస్సై పరమేశ్వర్ తెలిపారు మరోసారి మద్యం సేవించి వాహనం నడిపితే జైలుకు పంపిస్తానని హెచ్చరించారు అని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

- జిల్లాలో 204 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- రబీ 25-26 సీజన్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు
- సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**మహబూబాబాద్ బ్యూరో, ఏప్రిల్ 06 (జనం సాక్షి):** ధాన్యం కొనుగోళ్ల నిర్వహణలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో (204) కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, సిఎంఆర్ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు, సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, సంబంధిత అధికారులు, మిల్లర్లు, కాంట్రాక్టర్లతో రబీ 25-26 సీజన్ ధాన్యం కొనుగోళ్ల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్లో సుమారు 2 లక్షల 60 వేల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం అన్ని విభాగాలు డీఆర్డిఏ, ఐకెపి, సహకార, వ్యవసాయ, రెవెన్యూ పోలీస్, మెప్మా, గిరిజన కార్పొరేషన్ అధికారులు సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేసి సిద్ధంగా ఉన్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో కొనుగోళ్లను నిర్వహించడం జరుగుతుందని అన్నారు, వచ్చే వారం నుండి జిల్లాలో కొనుగోలను ప్రారంభించడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు త్రాగునీరు, టెంట్, టాయిలెట్, చైర్స్, వైద్య శిబిరాలు, కల్పించడం జరుగుతుందని, జిల్లాలో డిమాండ్కు అనుగుణంగా గన్ని సంచులు, టార్పాలిన్లు, వేయింగ్ మిషన్లు, ప్యాడి క్లీనర్స్, సిద్ధంగా ఉంచుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ఐకెపి (52), ప్రాథమిక వ్యవసాయ సహకార శాఖ (143), గిరిజన కార్పొరేషన్ కోపరేటివ్ సంస్థ (8), మెప్మా (1), మొత్తం (204), కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సీఎంఆర్ డెలివరీ లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డీఎస్ఓ రమేష్, డీఎం సివిల్ సప్లై నరసింహారావు, మార్కెటింగ్ డిఎం వెంకటేశ్వర్లు, వ్యవసాయ శాఖ ఏడిఏ మురళి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, మెప్మా ప్రాజెక్ట్ అధికారిణి విజయ, అన్ని విభాగాల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కమలాపూర్, ఏప్రిల్ 06 ( జనం సాక్షి) :** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ పార్టీ జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ శోభన్ బాబు, ప్రవీణ్ భూపతి,తోట సురేష్, మౌటం బాబు, కనుకుంట్ల అరవింద్, ప్రభాకర్ రెడ్డి, ఇనుగాల రత్నాకర్, భోగి బిక్షపతి, చెలికె శ్రీనివాస్, జక్కుల రమేష్,బుర్ర కరుణాకర్,తుమ్మ రాజేష్, జెట్టి సారంగపాణి, రమేష్, రాంబాబు,ఆకాష్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజ్ పనులు ప్రారంభం



**వెంకటాపూర్ (రామప్ప), ఏప్రిల్ 6 (జనం సాక్షి):** మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆదేశాలమేరకు 55 లక్షలతో సిసి సైడ్ డ్రైనేజ్ పనులు సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ స్వామి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో రామప్ప చైర్మన్ ఐలయ్య,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు కోటి ఉప సర్పంచ్ రాజు గ్రామకమిటీ అధ్యక్షుడు శ్రీను,జంగిలి రవి,వార్డ్ మెంబర్ నల్ల కోటి,బొంతల సుజాత,అన్నబోయిన లావణ్య శ్రవణ్ ,ప్రమోద్ యూత్ నాయకులు జాకీర్ చికుర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలి

- రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల పిలుపు




**గూడూరు, ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** గూడూరు నియోజక వర్గం సాధన కోసం సమరశీల పోరాటాలు చేయాలని గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ ) నాయకులు పిలుపునిచ్చారు. గూడూరు మండల కేంద్రంలోని కన్యక పరమేశ్వరి ఫంక్షన్ హాల్లో గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ( జేఏసీ ) ఆధ్వర్యంలో సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఆదివాసి వీరుడు కొమరం భీమ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తాసిల్దార్ నాగ భవానికి నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గూడూరు నియోజకవర్గ సాధన జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నాయకులు మాట్లాడుతూ నూతన నియోజకవర్గ పునర్విభజనలో భాగంగా గూడూరు మండల కేంద్రాన్ని నియోజకవర్గంగా ఏర్పాటు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రైతు సంక్షేమమే ప్రజా పాలన ప్రభుత్వ ధ్యేయం

- వంగపహాడ్ లో మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం..
- కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నాగరాజు కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి..



**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 6 (జనం సాక్షి) :** రైతులు పండించిన ప్రతి గింజకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గం, హనుమకొండ జిల్లా వంగపహాడ్ గ్రామంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మరియు హనుమకొండ డిసిసి అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: రైతులు దళారులను నమ్మి మోసపోకుండా, ప్రభుత్వం కల్పించే మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా ఉంటుందని, అన్నదాతల అభివృద్ధికి కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐకి విరివిగా విరాళాలు ఇవ్వండి

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




**హనుమకొండ ప్రతినిధి ఏప్రిల్ 6 (జనంసాక్షి) :** ప్రజా సమస్యల పరిష్కారానికే రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని చేపట్టినట్లు, పేద ప్రజల కోసం పనిచేస్తున్న సిపిఐ కి విరివిగా విరాళాలు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం హనుమకొండ నగరంలోని బాలసముద్రంలో ఇంటింటా సీపీఐ కార్యక్రమాన్ని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఐ తెలంగాణ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈ ప్రచారాన్ని ప్రధానంగా ప్రజా సమస్యలను తెలుసుకోవడానికి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టడానికి చేపడుతున్నామన్నారు. ఈ ప్రచారంలో పార్టీ నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల సాధకబాధకాలను స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా పేదల ఇండ్లు, ఇండ్ల స్థలాలు, గుడిసె వాసులకు పట్టాలు, రేషన్ కార్డులు, పెన్షన్ లు, సాగునీరు వంటి స్థానిక సమస్యలపై దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమస్యలపై ప్రజల నుండి ఫిర్యాదులను సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ముఖ్యంగా ఆరు గ్యారెంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో ఆలస్యం జరుగుచున్నదని అన్నారు. దీంతో ప్రజలు హామీల అమలుపై ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, రాష్ట్ర సమితి సభ్యురాలు మండ సదాలక్ష్మి , పార్టీ నాయకులు ఎన్ ఎ స్టాలిన్, మునిగాల బిక్షపతి, ఎదునూరి వెంకట్రాజం, కొట్టేపాక రవి, యేశబోయిన శ్రీనివాస్, వేల్పుల సారంగపాణి, మాలోత్ శంకర్ నాయక్, కండె నర్సయ్య, బరిగేల కుడిస్వామి, రాజారావు రత్నం, సలకుల స్వరూప, రాజారావు శ్రీను, బోడిగే కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆహార భద్రతలో రాజీ పడొద్దు

- జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి.




**ములుగు,ఏప్రిల్06(జనం సాక్షి):** ప్రజలందరూ ఆహార భద్రత నాణ్యత విషయంలో రాజీ పడవద్దని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా ఆరోగ్య వారోత్సవాలలో ఫుడ్ సేఫ్టీ ఫోకస్ డే పై జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలందరూ కూడా ఆహార భద్రత విషయంలో రాజీ పడకూడదని నాణ్యమైన ఆహారం ద్వారానే మెరుగైన ఆరోగ్యం సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఆహార ముడి పదార్థాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా గడువు తేదీ ప్యాకింగ్ తయారీ తేదీ క్షుణ్ణంగా పరిశీలించాలని గడువు తీరిన వస్తువులను ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయరాదని సూచించారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ వేణుగోపాలరావు, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, డిఈఓ సిద్ధార్థ రెడ్డి, ఫుడ్ సేఫ్టీ జోనల్ ఆఫీసర్, ట్రైబల్ వెల్ఫేర్ డిడి జనార్దన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కులగణన సర్వే బకాయిలను చెల్లించాలి : జబ్బ రవి

**మంగపేట ఏప్రిల్ 06 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే (కులగణన) 2024 నవంబర్ నెలలో ప్రారంభమైంది. ఈ సర్వేలో 60 ప్రశ్నలతో కూడిన జాబితాను ఉపాధ్యాయులు వారికి కేటాయించిన ప్రాంతంలో వివరాలను సేకరించి అధికారులకు అందించడం జరిగిందని టిపిఎస్ టిడబ్ల్యుటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జబ్బ రవి అన్నారు. ఈ సర్వేలో ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్స్ లుగా ఉపాధ్యాయులకు విధులు కేటాయించారని కులగణన సర్వేలో పాల్గొన్న ఎన్యుమరేటర్స్ లకు 10 వేలు రూపాయలు, సూపర్వైజర్స్ లకు 15 వేల రూపాయల చొప్పున చెల్లిస్తామని చెప్పారన్నారు. కానీ కులగణన పూర్తి జరిగి సుమారు రెండు సంవత్సరాల కాలం గడుస్తున్నా నేటి వరకు కుల గణన సర్వే బకాయిలు చెల్లించకపోవడం సరైనది కాదని వారన్నారు. కుల గణన డాటా ను నమోదు చేసిన కంప్యూటర్ ఆపరేటర్లకు బకాయిలు చెల్లించి ఎన్యుమరేటర్స్, సూపర్వైజర్లుగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు బకాయిలు చెల్లించకపోవడం అన్యాయమని వారన్నారు. ఇప్పటికైనా కుల గణన సర్వే బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని జబ్బ రవి డిమాండ్ చేశారు.